పిల్లల కొరకు బైబిలు

బహుమతులు

# దానియేలు మరియు కల మర్మము



వ్రాసిన వారు: Edward Hughes

వివరించిన వారు: Jonathan Hay

దత్తత చేసుకున్న వారు: Mary-Anne S.

అనువాదము చేసినవారు: Paul Prabhakar P.

సమర్పించు వారు: Bible for Children

www.M1914.org

©2014 Bible for Children, Inc.

అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించుటకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.

రాజైన నెబుకద్నెజరు ఒక కలను కని ఎంతో కలత చెందాడు. దేవుని శక్తిచేత దానియేలు ఆ కలను కల భావమును చెప్పగలిగాడు.



దానియేలు రాజుతో "రాజా, తాము చూచుచుండగా ఒక గొప్ప ప్రతిమ మీకు కనబడింది కదా!" అని అన్నాడు.



దానియేలు ఆ కలను వివరించడం మొదలు పెట్టాడు. ఆ ప్రతిమ యొక్క శిరస్సు (తల) బంగారముతో చేయబడినది.



దాని రొమ్ము మరియు
భుజములు వెండితో
చేయబడినవి.



దాని ఉదరము (కడుపు) మరియు తొడలు ఇత్తడితో చేయబడ్డాయి.



దాని పాదములలో కొంత భాగం
ఇనుముతోను మరి కొంత
భాగం మట్టితోను
చేయబడింది.



ప్రతిమను గూర్చి వివరించిన తర్వాత మిగతా కల భావమును దానియేలు రాజుకు వివరించాడు.



"చేతి సహాయము లేకుండానే తీయబడిన ఒక రాయి మీకు కనబడింది" అని దానియేలు రాజుతో అన్నాడు.



"ఆ రాయి ఇనుము మట్టి కలిసిన ఆ ప్రతిమపై పడి తుత్తునియలుగా విరుగగొట్టింది."



"ఆ రాయి ఆ ప్రతిమను దంచి చెత్తవలె
చేయగా అది గాలికి కొట్టుకుపోయింది."
ప్రతిమను విరుగగొట్టిన ఆ రాయి సర్వ
భూతలమంత మహా పర్వతమయింది
"అని దానియేలు రాజుకు వివరించాడు."



సరిగ్గా తాను కనిన కలను దానియేలు ఇంత ఖచ్చితముగా ఎలా చెప్పగలిగాడని రాజు ఆశ్చర్యపడ్డాడు. దేవుడు మాత్రమే దానియేలుకు కలను కల భావమును తెలిపాడు కాబట్టి దానియేలు రాజుకు వివరించగలిగాడు. అప్పుడు దానియేలు రాజుకు కల భావమును వివరించసాగాడు.





దానియేలు రాజుతో "రాజా, పరలోకమందున్న దేవుడు తమకు రాజ్యమును అధికారమును బలమును ఘనతను అనుగ్రహించాడు" "మీరే ఆ బంగారు శిరస్సు" అని చెప్పాడు.

మరియు దానియేలు రాజుతో మీ రాజ్యము
త్వరలో అంతరించిన తరువాత
వెండి అనగా మీకంటే తక్కువైన
రెండవ రాజ్యమొకటి
లేస్తుంది. ఇత్తడి
మూడవ రాజ్యమునకు
గురుతుగా ఉన్నది.
ఇనుము మరియు
మట్టి అనగా అది
నాలుగవ రాజ్యమును
సూచిస్తున్నది
అని అన్నాడు.



చివరగా దానియేలు రాజుతో "ఆ దినములలో పరలోకమందున్న దేవుడు ఒక రాజ్యమును స్థాపించును, దానికెన్నటికిని నాశనము కలుగదు" అని అన్నాడు.



దేవుడు మాత్రమే కల భావమును
వివరించగలిగే శక్తిని దానియేలుకు
అనుగ్రహించాడని రాజు గ్రహించి
గొప్పబహుమానములు ఇచ్చి
దానియేలును ఘనపరచాడు.





మొదటి
మూడు
రాజ్యములు
గతించిపోయాయి.

నాల్గవ రాజ్యము
తరువాత దేవుని
రాజ్యము వస్తుంది.
త్వరలో
మెస్సీయ
భూమిపై తన
పరిపాలనను
ప్రారంభించబోతున్నాడు.

దానియేలు మరియు కల మర్మము

ఈ కథను మనము బైబిలులో

దానియేలు 2వ అధ్యాయము

అధ్యాయములలో చూడగలము

“నీ వాక్యములు వెల్లడి అగుటతోడనే వెలుగుకలుగును”
కీర్తనలు 119:130

# ముగింపు

ఈ బైబిల్ కథ మనలను సృష్టించిన అద్భుతమైన దేవుని గురించి తెలియజేస్తుంది. ఆయన ఎవరో తెలుసుకోవాలని దేవుడు నిన్ను కోరుకుంటున్నాడు. మనము చెడుపనులు జరిగించి పాపము చేశామని దేవునికి తెలుసు. పాపమునకు శిక్ష మరణము, కాని దేవుడు నిన్ను బహుగా ప్రేమించి నీ పాపశిక్షను భరించుటకు తన ప్రియకుమారుడైన యేసును సిలువపై మరణించుటకు పంపాడు. ఆ తరువాత యేసు మరణమును జయించి పరలోకమునకు వెళ్లాడు. నీవు యేసుని నమ్మి నీపాపములను క్షమించమని అడిగినయెడల ఆయన నిశ్చయముగా క్షమించి నీయందు నివసించును. నీవు ఆయనతో యుగయుగములు జీవించెదవు.

ఇది నిజమని నీవు నమ్మినట్లయితే దేవునికి ఈలాగు ప్రార్థన చేయుము. ప్రియమైన దేవా, నీవు దేవుడవని నమ్ముచున్నాను. నా పాపములకొరకు యేసు మరణించి తిరిగిలేచెనని నమ్ముచున్నాను. దయతో నా పాపములను క్షమించి నా జీవితములోనికి వచ్చి యుగయుగములు మీతో ఉండుటకు నాకు నిత్యజీవమును ప్రసాదించుము. నీ బిడ్డగా జీవించుటకు మరియు నీకు లోబడుటకు నాకు సహాయము చేయుము. ఆమెన్!

ప్రతిదినము బైబిలు చదివి దేవునితో మాట్లాడుము.